


19 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
సోమవారం 8 డిసెంబర్ 2025 పేజీలు 8



# సాయుధ దళాల సేవలు అజరామరం

### సాయుధ దళాల పతాక నిధికి విరాళాలు అందించడం మన భాధ్యత

### ఇంచార్జి జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.ఇలక్కియ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** దేశ రక్షణకు ప్రాణాలను అర్పించిన సైనికకుల సేవలలు వెలకట్టలేమని సాయుధ దళాల నిధికి తోచిన సహాయం మాజీ సైనికుల కుటుంబాలను ఆదుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) పురస్కరించుకుని ఆదివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్, ఇంచార్జ్ కలెక్టర్ ఇలక్కియ సాయుధ దళాల పతాక నిధికి విరాళం అందించి జిల్లా సైనిక సంక్షేమ అధికారి నుండి పతాకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సైనికులకు మాజీ సైనికులకు వారి కుటుంబ సబ్యులకు పతాక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా రన్నారు.

● 2 లో..

వివరాలు 2లో



## మెకానిక్స్ అభివృద్ధికి సహకారం అందిస్తా

### ఎంపీ కేశినేని శివనాథ్

వివరాలు 2లో...

### నిబంధనల పేరుతో..

# ఇబ్బందులు పెట్టొద్దు

### రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయండి

### ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ : రైతులు ఎన్నో వ్యయప్రయాసల కోర్చి, ఆరుగాలంకష్టించి పండించిన ధాన్యాన్ని నిబంధనల పేరుతో ఇబ్బందులు పెట్టకుండా రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులకు విజ్ఞప్తి చేసారు. బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో రహదారిపై రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం వేలేరు నుంచి రెమల్లె వెళుతూ మార్గమధ్యలో రోడ్డు పై ఆరబెట్టిన ధాన్యం రాశుల వద్ద ఆగి ఎండ పెట్టిన ధాన్యాన్ని





### పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మోకాళ్ల మీద కూర్చుని

## ప్రజలకు క్షమాపణ చెప్పాలి

### మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న

### పరకామణి చోరీ కేసు విషయంలో జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ బుద్దా వెంకన్న

విజయవాడ మేజర్ న్యూస్ : పరకామణి చోరీ కేసులో భగవంతుడి సొమ్ము దోచుకున్న వారిని వెనకేసుకొస్తున్న పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. పరకామణి చోరీ కేసులో నిందితుడు రవికుమార్ ఇచ్చిన వాంగూల్మంపై ఆదివారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న మీడియా సమావేశం నిర్వహించారు.

2

(మొదటిపేజీ తరువాయి)



## నిబంధనల పేరుతో ఇబ్బందులు పెట్టొద్దు

పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులు పెడుతున్నారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం ఎక్కువగా ఉండటంతో ధాన్యాన్ని ఎండబెట్టినట్లు రైతులు వివరించారు. తేమ శాతం విషయంలో ప్రభుత్వ నిబంధనలను సడలించాలని రైతులు యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారులు, సంబంధిత మంత్రి తో మాట్లాడి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని రైతులకు యార్లగడ్డ హామీ ఇచ్చారు. అనంతరం పౌరసరఫరాల శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే యార్లగడ్డ తేమ శాతం విషయంలో చూసి చూడనట్లు వ్యవహరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, వేలేరు పిఎసిఎస్ అధ్యక్షులు ఆవిర్నేని భవాని శంకర్, రైతులు పాల్గొన్నారు.

## మండలి వెంకట కృష్ణారావు జయంతి వేడుకలు

**నాగాయలంక డిసెంబర్ 7 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి కమిటీ సభ్యులు పూలమాలవేసి ఘనముగా నివాళు లర్పించారు. నిత్యము జరుగుతున్న మండలి వెంకటకృష్ణారావు శతజయంతి కార్యక్రమంలో



భాగంగా నాగాయలంక డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ బండ్రెడ్డి.మల్లికార్జున్ రావు( చిన్న బాబు) బండ్రెడ్డి హరి భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గుడివాక శివాజీ గుడివాడ శివరావు రేమాల బాబురావు మాదివాడ అర్జున్ రావు ముమ్మారెడ్డి సురేష్ మెండు లక్ష్మణరావు ఉప్పల ప్రసాద్ తానంకి చంటి పేర్ల. భీమేశ్వరరావు తలసిల శివశంకర్ మర్రిపాలెం మాజీ సర్పంచ్ బండ్రెడ్డి బోసు,తలశిల.రాఘవరావు కూటమి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి అనంతరం కార్యక్రమానికి విచ్చేసినటువంటి మండలి అభిమానులకు మిఠాయిలు పంచి కార్యక్రమాలు జయప్రదం చేసినారు.

# సాయుధ దళాల సేవలు అజరామరం



(మొదటిపేజీ తరువాయి)

దేశ రక్షణకై పోరాడి ఆసువులుబాసిన సైనికుల నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. దేశ గౌరవాన్ని కాపాడేందుకు సరిహద్దుల్లో ధైర్యంగా పోరాడి వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు అండగా నిలిచే సంకల్పంతో 1949 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 7వ తేదిన సాయిధ దళాల పతాక దినోత్సవాన్ని పాటిస్తున్నామన్నారు. భారత సైనికులు మొక్కవోని దీక్షతో చూపుతున్న దేశభక్తి సాహసం త్యాగాల పట్ల దేశం గర్విస్తుందన్నారు. పాకిస్తాన్ చైనాలతో జరిగిన, కార్గిల్ యుద్ధ పోరాటం ముంబై తాజ్ హోటల్ పై దాడి ఇటీవల కాశ్మీర్ లో పర్యాటకుల పై ముష్కరుల దాడి కి సమాధానం గా ఆపరేషన్ సింధూర్ వంటి సంఘటనలతో పాటు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు భారత జవానుల ధైర్యసహసాలు తెగువకు జాతి యావత్తు గర్విస్తుందన్నారు. ఆయా సమయాలలో ఎంతో మంది జవానులు వీరమరణం పొందరన్నారు. నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటే అందుకు కారణం మన సైనికుల రక్షణే కారణమన్నారు. దేశ రక్షణలో పాటుపాడుతున్న ప్రతి సైనికునికి మనం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. వారి రుణం తీర్చుకునే అవకాశం పతాక దినోత్సవం కల్పించిందన్నారు. వీర మరణం పొందిన సైనికుల తల్లిదండ్రులు, వితంతువులు అయిన భార్య పిల్లలకు మనకు తోచిన రీతిలో స్పందించి జిల్లా ప్రజలు వ్యాపార వేత్తలు పారిశ్రామిక వేత్తలు విద్యాసంస్థలు విరివిగా విరాళాలు అందించాలని ఇలాక్కీయ పిలుపు ఇచ్చారు. జిల్లా సైనిక సంక్షేమ అధికార సర్జన్ లెఫ్టనెంట్ కమాండర్ కె. కళ్యాణ వీణ మాట్లాడుతూ యుద్ధ సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు, వికలాంగులైన వారి సంరక్షణకు సామాజంలో ప్రతి ఒక్కరూ ఇతోధిక సహాయం అందిస్తే గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు అండగా ఉన్నట్లవుతుందన్నారు.

గుండె జబ్బులు క్యాన్సర్ జాయింట్ రీప్లే స్మెంట్ వంటి తీవ్రమైన వ్యాధులతో బాదపడుతూ చికిత్స చేయించుకోలేని మాజీ సైనికులకు ఈ విరాళం ద్వారా సహాయం అందించే అవకాశం ఉందన్నారు. పతాక నిధికి అందించే విరాళాలలకు 80(జి) (5) (6) ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ యాక్ట్ 1961 ద్వారా ఆదాయ పన్ను రాయితీ లభిస్తుందని, స్వచ్ఛందంగా విరాళాలు అందించేందుకు ముందుకు వచ్చేవారు జిల్లా సైనిక సంక్షేమ అధికారి,ఎన్టీఆర్ జిల్లా పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఖాతా 62067742138 నెంబర్ ఐఎఫ్ఎస్సీ కోడ్ ఎసబిఐఎన్ 0020899 ద్వారా నేరుగా తమ విరాళాలు అందించవచ్చునని ఆమె తెలిపారు.నగరానికి చెందిన విశ్రాంత ప్రిన్సిపాల్ కాళి ప్రసాద్ ప్రతి ఏడాది సాయుధ దళాల పతాక నిధికి విరాళం యిచ్చినట్లే ఈ ఏడాది కూడా 25 వేల రూపాయలు ఇంచార్జ్ కలెక్టర్ ద్వారా అందజేసినందుకు ధన్యవాదాలు తెలిజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సిబ్బంది, సైనిక సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, మాజీ సైనికులు, వారు కుటుంబ సబ్యులు పాల్గొన్నారు.

# మెకానిక్స్ అభివృద్ధికి సహకారం అందిస్తాను

**విజయవాడ మేజర్ న్యూస్ :** టూ వీలర్స్ మెకానిక్స్ వాహనాల తయారీలో వస్తున్న సాంకేతికను అందిపుచ్చుకోవాలని, అందుకు కావాల్సిన సహాయ సహకారలను అందిస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కార్మికులు, శ్రామికులకు అండగా నిలబడి వారి ఆర్థికాభివృద్ధి కి కృషి చేస్తోందన్నారు. న్యూ నవ్యాంధ్ర టూ వీలర్స్ మెకానిక్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న రైల్వే స్టేడియం మెకానిక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్, దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్నలతో కలిసి హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్ లో తలపడే నవరంగ్ మెకానిక్స్ జట్టు వర్సెస్ ఒన్ టౌన్ మెకానిక్స్ జట్టు సభ్యులకి ఎంపీ కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. స్టేడియంలో మెకానిక్స్ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు.అనంతరం సరదాగా కాసేపు ఎంపీ కేశినేని శివనాథ్ క్రికెట్ ఆడారు ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నిత్యం పనులు చేస్తూ జీవించే వారికి క్రీడలు ఆట విడుపు వుంటాయన్నారు. ఒక టీమ్ గా ఆడే క్రీడల వల్ల ఐక్యమత్యం పెరుగుతోందన్నారు. గెలుపు ఓటములను లెక్కలోకి తీసుకూడదన్నారు. క్రీడలు ఆరోగ్యం మెరుగుదలకు ఎంతో ఉపయోగంగా వుంటాయన్నారు. మెకానిక్స్ అందరూ ఒక ప్రొడక్ట్ తయారు చేసేందుకు క్లస్టర్ గా ఏర్పడితే...అదనపు



ఆదాయం రావటానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. నవరంగ్ మెకానిక్స్ జట్టు వర్సెస్ ఒన్ టౌన్ మెకానిక్స్ జట్టు కి జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ లో ఒన్ టౌన్ మెకానిక్స్ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు గొర్తి శ్రీనివాస చక్రవర్తి, న్యూ నవ్యాంధ్ర టూ వీలర్స్ మెకానిక్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ప్రసాద్, జనరల్ సెక్రటరీ యం.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు డాక్టర్ సంకే విశ్వనాధంతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్. జగన్ మోకాళ్ల మీద కూర్చుని ప్రజలకు క్షమాపణ చెప్పాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకామణి చోరీ కేసులో నిందితుడు రవికుమార్ తాను మహాపాపం చేశాను. అతి పెద్ద తప్పు చేశానంటుంటే, పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మాత్రం పరకామణీ చోరీ కేసు చాలా చిన్నదని వ్యాఖ్యలు చేయటం చూస్తేంటే భగవంతుడి పై ఎంత నమ్మకం వుందో అర్థమవుతుందన్నారు. పరకామణీ చోరీ కేసు చాలా చిన్నదని భక్తుల మనోభావాలు పట్టించుకోకుండా వ్యాఖ్యలు చేయటం సిగ్గులేని తననానికి నిదర్శనమన్నారు. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పరకామణి కేసు చాలా చిన్నది అని చెప్పడం లో ఆశ్చర్యపోవటం లేదన్నారు. ఎందుకంటే లక్షల కోట్ల రూపాయలు దోచుకున్న జగన్ కి పరకామణి చోరీ కేసు చిన్నగానే కనిపిస్తుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి పరకామణి కేసులో ఎందుకు అంతగా భుజాలు తడుముకుంటున్నాడంటూ ప్రశ్నించారు.తాను దొంగతనం చేశానని...పశ్చాత్తాపంతో వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తుల్లో 90 శాతం శ్రీవారికి రాసి ఇచ్చినట్లు రవి కుమార్ చెప్పటం చూస్తే... తాడేపల్లి నుంచి వచ్చిన స్క్రిప్ట్ చదివాడన్న విషయం క్లియర్ గా అర్థమవుతుందన్నారు. వ్యాపారం ద్వారా అన్ని కోట్ల రూపాయలు సంపాదించిన రవికుమార్ కు పరకామణి లో చోరీ చేయాల్సిన అవసరం ఎందుకు వుంటుంది... దొంగతనం చేయాలనే ఆలోచన ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. పరకామణి చోరీ కేసు అప్పుడు తాడేపల్లి ఆదేశాలు ప్రకారం రాజీ కుదిరిందన్నారు. నిందితుడు రవికుమార్ వీడియో రిలీజ్ చేయటం వెనక కూడా తాడేపల్లి పెద్ద వున్నాడన్నారు. రవికుమార్ తో మరో సారి డ్రామాలు ఆడిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే జగన్ సీఎంగా వున్న సమయంలో తిరుమలకు భక్తితో వెళ్లలేదని, రవి కుమార్ వివాదాన్ని అడ్డుపెట్టుకుని దోచుకోవటానికి వెళ్లాడన్నారు. ఇప్పుడు తన విషయం బయటకి వస్తుందని రవికుమార్ ను హత్య చేస్తారనే అనుమానాలు వ్యక్తం చేశారు. నిందితుడు రవి కుమార్ చిన్న తప్పు చేస్తే...కోట్ల రూపాయల ఆస్తులు ఎందుకు రాయించుకున్నారో త్వరలో వాస్తవాలు బయటపడతాయన్నారు. రవికుమార్ నుంచి మొత్తం ఎవరు ఎంత ఆస్తులు రాయించుకున్నారో తేలాలన్నారు. రవికుమార్ తాను ఎవరికీ ఆస్తులు ఇవ్వలేదని వీడియో రిలీజ్ చేయటం వెనక తాడేపల్లి పెద్ద వున్నాడన్నారు. రవికుమార్ వీడియోలో తనకి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని చెప్పాడు, హత్య గావింపబడిన సతీష్ కుమార్ కి కూడా ముందు బెదిరింపు కాల్స్ వచ్చాయని



ఆయన కుటుంబ సభ్యులు చెప్పారు. అంటే పరకామణి చోరీ కేసు వెనక వున్న పెద్ద మనుషులకు రవికుమార్ టార్గెట్ అయినట్లుగా అర్థమవుతుందన్నారు. ఒక తప్పును కప్పి పుచ్చుకోవటానికి వరుస పెట్టి తప్పులు చేసుకుంటూ వెళుతున్నారని, అన్ని విషయాలు ప్రజలకు అర్థమవుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబు కుటుంబం పై, ఆయన సతీమణి నారా భువనేశ్వరి పై నీచంగా మాట్లాడటం వై.ఎస్.జగన్ మానుకోవాలని సూచించారు. వై.ఎస్.భారతి లాగా నారా భువనేశ్వరి రాజకీయాల్లో లేరన్నారు. ఆస్తులు సంపాదించుకోవటానికి కంపెనీలు పెట్టలేదన్నారు. రైతులకు అండగా నిలబడేందుకు హెరిటేజ్ సంస్థ ను స్థాపించిందన్నారు. నారా కుటుంబం ఎప్పుడు ప్రజలకు అండగా వుంటుంది...అందర్నీ కలుపుకుని అప్యాయత పంచుతుంది ఆ కుటుంబం. ఆస్తుల కోసం కన్నతల్లి, చెల్లిని వెళ్లకొట్టిన చరిత్ర జగన్ సొంతం అంటూ ఎద్దేవా చేశారు. సొంత బాబాయిని చంపిన వారిని పక్కన పెట్టుకుని కాపాడిన ఘన చరిత్ర జగన్ సొంతమన్నారు. ఆపదలో వున్న వారిని నారా భువనేశ్వరి ఆదుకుంటుందని తెలిపారు. జగన్ కు సిగ్గు శరంలేదు కాబట్టే అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. నిందితుడు రవికుమార్ విషయంలో పూర్తి విచారణ జరుగుతుందన్నారు. పరకామణి కేసులో తాడేపల్లి ప్యాలెస్ కు వున్న లింకులు త్వరలోనే బయటపడతాయన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన జగన్, మెకాళ్లపై కూర్చొని బహిరంగంగా ప్రజలకు క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు ఇంకోసారి చేస్తే భక్తులతో పాటు ప్రజలు జగన్ కి బుద్ధి చెప్పటానికి సిద్దంగా వున్నారని తెలిపారు. పేర్ని నాని కు బుద్దా వెంకన్న కౌంటర్పేదల బియ్యం బొక్కేసిన దొంగ పేర్ని నాని మీడియా ముందు సచ్చీలుడు లాగా మాట్లాడటానికి సిగ్గుండాలన్నారు. అమాయకురాలైన భార్యను అక్రమ బియ్యం కేసులో ఇరికించిన ఘనుడు పేర్ని నాని అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భార్యను పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతూ దర్జాగా పేర్ని నాని తిరుగుతున్నాడన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై వెటకారంగా, వ్యంగ్యంగా మాట్లాడుతున్నాడని మండిడపడ్డారు. పేర్ని నాని జీవితమే ఒక వ్యంగ్య చిత్రం....ఆ విషయం పేర్ని నాని తెలుసుకోవాలన్నారు. ఇంకోసారి పిచ్చి వాగుడు వాగితే ఊరుకునేది లేదంటూ హెచ్చరించారు. పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోవటం తో పాటు సూక్తులు మానుకోవాలన్నారు.

# ఉయ్యూరు మున్సిపాలిటీకి మొంథ తుఫాన్ మేలు

## జనరేటర్ల ఖర్చు రోజుకు అక్షరాల 3. 20 లక్షలు?

## విరిగిన చెట్ల తొలగింపుకు ఖర్చు 4 లక్షలు ?

## రెయిన్ కోటుల ఖర్చు 90వేలు?

## ప్రజాధనం దుర్వినియోగంపై విమర్శలు?

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** రాష్ట్రానికి తుఫానులు వస్తే... నష్టం.కానీ ఉయ్యూరు మున్సిపాలిటీకి లాభం అది ఎలా అనుకుంటున్నారా... అసలు సంగతి తెలిస్తే ఆ అవాక్కు అవుతారు సుమా...! రాష్ట్రానికి తుఫాన్ లు వచ్చిన ప్రతిసారీ అటు రైతులు ఇటు ప్రజలు ఎంతో కొంత నష్టపోవటం జరుగుతుంది. దీంతో బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం, నిధులు కేటాయించడం పరిపాటి. ఈ క్రమంలో ఇటీవల తుఫాను రాష్ట్రాన్ని తడిసి ముద్ద చేసింది. ఇదే అదునుగా భావించిన ఉయ్యూరు మున్సిపల్ అధికారులు పాలకులు తమదైన శైలిలో నిధులు ఖర్చుచేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఆయా నిధులు ఖర్చులకు సంబంధించి యు ఎఫ్ ఆర్ టి ఐ రాష్ట్ర కోకన్వీనర్, సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో మీడియాకు తెలిపారు.రైతులు, ప్రజలు నష్టపోతున్నారేమో గాని, ఉయ్యూరు మున్సిపాలిటీ చైర్మన్‌కు, సిబ్బందికి మాత్రం పండగ చేసుకోవడానికి ఆస్కారం కల్పించిందన్నారు. "మొందా తుఫాన్" తో ఉయ్యూరు పట్టణంలో కరెంటు కటింగ్ కొరత లేకున్నప్పటికీ పట్టణ వాసులకు తాగునీటి సరఫరా అందించే వాటర్ ట్యాంకుల వద్ద 9 జనరేటర్ ల నిర్వహణకు రోజుకు రూ.3.30 లక్షలు ఖర్చు ఖర్చు చేశారన్నారు. అలాగే పలుచోట్ల తుఫాను తాకిడికి విరిగిన చెట్లను తొలగించటానికి మున్సిపాలిటి నుండి.4 లక్షలు చేయడం జరిగిందన్నారు. దీనికి తోడు.పారిశుధ్య కార్మికుల రెయిన్ కోటులు అందించేదుకు గాను ఖర్చు 90 వేలు చేశారన్నారు. వాస్తవంగా విరిగిన చెట్లు తక్కువే.కరెంటు కటింగ్ కొరత నామ మాత్రమే, వీటికి తోడు పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన రైన్ కోర్టులు ఖర్చు అత్యల్పమే అయినప్పటికీ అధికారులు పాలకులకు తలకి వాస్తవ ఖర్చులకు భిన్నంగా ఖర్చును అత్యంత ఎక్కువగా చూపించు మరి దండుకున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాధనం దుర్వినియోగంలో ఉయ్యూరు మున్సిపాలిటీ ముందడుగు వేస్తుందన్నారు.అవసరం ఉన్నా లేకున్నా కేవలం పాలకవర్గంతో నిమిత్తం లేకుండానే మున్సిపల్ చైర్మన్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం ఎంతవరకు సభమని ప్రశ్నించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి నుండి వైసీపీకి వలస వచ్చి పోటీ చేసి ఉయ్యూరు నగర పంచాయతీని వైసీపీ తరపున చైర్మన్ కైవసం చేసుకుని పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు.నాటినుండి 2024 వరకు వైసిపి తరపున విధులు నిర్వహించిన ఉయ్యూరు నగర పంచాయతీ కాస్త కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరుణంలో ఉయ్యూరు మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది. దీంతో నిధులు కూడా మెండుగా వచ్చాయి. పాలక వర్గంలో ఉన్న పలువురు సభ్యులు వైసీపీలో ఉంటూనే టిడిపికి చైర్మన్ కు అందుబాటులో ఉంటూ ప్రాతినిధ్యాన్ని చక్కబెడుతున్నారు. ఈ క్రమంలో చైర్మన్ చేసిందే చట్టం చెప్పిందే వేదం అనేలా ఉయ్యూరు మున్సిపల్ పాలన కొనసాగుతుందని నానుడి లేకపోలేదు. ఈ క్రమంలో అటు వైసీపీ శ్రేణితోటి ఇటు టిడిపి శ్రేణులతో కలిసి మెలిసి విధులు నిర్వహిస్తూ తమదైన శైలిలో చైర్మన్ ప్రత్యేక పాలన నిర్వహిస్తున్నారు. దీంతో ఉయ్యూరు మున్సిపాలిటీలో గత రెండు సంవత్సరాల క్రితం ప్రతిపక్షంగా ఉన్న టిడిపి నేడు అధికార పక్షంగా వ్యవహరిస్తుండగా అధికార పక్షంలో ఉన్న వైస్ చైర్మన్ లు ఇతర కౌన్సిలర్లు ప్రతిపక్ష హోదాలో విధులు నిర్వహించకపోవడం పట్టణవాసులను కలవరపెడుతుంది. ఏ సమస్యల పరిష్కారంలోనూ ఏ పార్టీ అధికార పార్టీలో తెలియని దుస్థితిలో పట్టణవాసులు జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి నెలకొంది.దీంతో పట్టణంలో సమస్యలు కొకోల్లలుగా దర్శనమిస్తున్నాయనటం లో సందేహం లేదు. ఒక పక్క పాలకవర్గం మొత్తాన్ని చేతబట్టి చైర్మన్ విధులు నిర్వహించడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనికి తోడు ఉయ్యూరు మున్సిపాలిటీకి చెందిన ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడంలోను పాలకవర్గం అధికార యంత్రాంగం ముందడుగు వేస్తుందనడంలో సందేహం లేదు. ప్రజా సమస్యల పరిష్కారంలో పట్టణ పాలకవర్గంతో పాటు అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# జర్నలిస్టు దాసు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యార్లగడ్డ

**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పాత్రికేయులు కనకవల్లి దాస్ కుటుంబ సభ్యులను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే వెంకట్రావ్ వేలేరు గ్రామంలోని దాస్ ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దాస్ కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేలేరు పిఏసిఎస్ అధ్యక్షులు అవిర్నేని భవాని శంకర్, కాకులపాడు డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, కాంతారావు, టిడిపి నాయకులు చలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎలక్ట్రికల్ సూపర్ డెంట్‌ను సత్కరించిన జంపాన






**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ఉయ్యూరులో శనివారం ఉదయం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన డివిజన్ విద్యుత్ శాఖ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎ పి సి పి డి సీ ఎల్ సూపరింటెండెంట్ ఎస్.సి వి.వి. చిరంజీవిని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర కో కన్వీనర్, మాజీ సర్పంచ్ జంపాన శ్రీనివాస్ గౌడ్ యు.ఎఫ్.ఆర్.టి.ఐ.స్థానిక ప్రతినిధుల బృందం తో మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో ఇక్కడ డీఈగా సేవలందించిన ఆయన, జిల్లా విద్యుత్ శాఖకు ఉన్నతాధికారి హోదాలో తొలిసారి రావడం స్థానికంగా ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎస్.సి. చిరంజీవి ని శ్రీనివాస్ గౌడ్ శాలువాతో ఆత్మీయంగా సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఉయ్యూరులో 132 కె.వి. స్టేషన్ కు వినతి.. మున్సిపాలిటీ హోదాకు మారి గృహాలు,వాణిజ్య తదితర అవసరాలకు విద్యుత్ వినియోగం అధికంగా పెరిగిన నేపథ్యంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఉయ్యూరు టౌన్ లో 132 కె.వి. స్టేషన్ ఏర్పాటు అవశ్యకతను వివరిస్తూ జంపాన శ్రీనివాస్ గౌడ్ సూపరింటెండెంట్ వి.వి. చిరంజీవికి వినతి పత్రాన్ని అందించారు. పలుమార్లు ప్రతిపాదనలు, శంకుస్థాపనలు జరిగినా 132 కె.వి. స్టేషన్ నిర్మాణ అంశం ముందుకు కదలటంలేదని, ప్రజల విద్యుత్ సమస్యల దృష్ట్యా ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ ఆయనను కోరారు.ఈ కార్యక్రమంలో యు.ఎఫ్.ఆర్.టి.ఐ. కోస్తా జిల్లాల కన్వీనర్ బేతపూడి జోగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బయ్యవరపు దుర్గా ప్రసాద్, తోట్లవల్లూరు మండల కన్వీనర్ మరీదు సాంబశివరావు, పమిడిముక్కల మండల కన్వీనర్ సాకే రాములమ్మ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర కో-కన్వీనర్, మాజీ సర్పంచ్ జంపాన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..చిరంజీవితో స్థానికంగా ఉన్న ప్రజల అనుబంధం ప్రత్యేకం. ఇక్కడ డీఈగా పనిచేసిన సమయంలో ప్రజల సమస్యలను ఆయన పరిష్కరించే తీరు ఆదర్శంగా ఉండేది. సేవలో అంకిత భావం, మాటలో వినయం, పనిలో నిబద్ధత కలిసిన అధికారి ఆయన. ఎస్సీ స్థాయి పదవిలోకి ఎదిగి మన మధ్యకు రావడం సంతోషంగా ఉంది. ఇక్కడ ఆయన చేసిన సేవలను ప్రజలు మరువలేదు. భవిష్యత్తులో కూడా అదే స్ఫూర్తితో జిల్లా అధికారిగా చిరంజీవి పనిచేయాలని మా ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్సీ వి.వి. చిరంజీవి మాట్లాడుతూ.ఉయ్యూరు డివిజన్ లో పనిచేసి ఇక్కడకు ఎస్.ఈ గా రావడం నాకు ఆనందంగా ఉంది. గతంలో ఇక్కడ పనిచేసినప్పుడు ప్రజలు చూపిన సహకారం, ప్రేమ ఇంకా గుర్తుంది.హోదా ఎలా ఉన్నా ప్రజల అవసరాలు గుర్తించి అందరి సహకారంతో శాఖ పరంగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను.నాకు గౌరవ సత్కారం చేసిన యూనైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్, వారి ప్రతినిధులకు ధన్యవాదాలు అని ఆయన తెలిపారు.

## చిల్లకల్లు-2 ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సాయి మణికంఠ



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** మండలంలో చిల్లకల్లు పోలీస్ స్టేషన్ లో ట్రైనీ ఎస్ఐ గా వచ్చిన సాయి మణికంఠ ఆదివారం చిల్లకల్లు- 2 ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ట్రైని ఎస్ఐ గా వచ్చిన ఆనాటి కాలంలోనే పై అధికారుల మన్ననలు పొంది మంచి గుర్తింపు సంపాదించడం వల్ల అదే స్టేషన్ కి ఎస్-2 గా సాయి మణికంఠ ని అధికారులు నియమించడం వల్ల ఏసీపీ తిలక్, సీఐ పి వెంకటేశ్వర్లు స్థానిక స్టేషన్ ఎస్ఐ-1 టి సూర్య శ్రీనివాస్, స్టేషన్ సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఎఫ్ బిఓ ఏఈ కృష్ణలంక ఎం. రవికుమార్**

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ది.8.12.2025, సోమవారం ఉదయం 8:00 గంటల నుండి 11.00 గంటల వరకూ కృష్ణలంక సెక్షన్, 33కెవి/11కెవి పీఎస్ఆర్ ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో, 11 కెవి మెట్ల బజార్ ఫీడర్ విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, మైంటెనెన్సు నిమిత్తము విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విజయవాడ టౌన్ ఏపీసీపీడీసీయల్ కార్యనిర్వాహక ఇంజనీర్‌పి. రవీంద్రబాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపినట్లు ఎఫ్ బిఓ ఏఈ కృష్ణలంక ఎం. రవికుమార్ తెలియజేశారు. విద్యుత్ సరఫరా నిలుపు ప్రదేశాలు :- 11కెవి మెట్ల బజార్ పరిధిలో :- హై స్కూల్ రోడ్డు, వల్లూరు వారి వీధి, గుంటూరు వారి వీధి, రెహమాన్ వీధి, పెద్దివారి వీధి, బీచ్ రోడ్, పచ్చ మేడ బజార్, మెట్ల బజార్, ఫీడర్ రోడ్ రామాలయం దగ్గర, నిమ్మల వారి వీధి, మంటాడ వారి వీధి, కొట్టు సుబ్బారావు వీధి, వర్మ వీధి ఆయా తదితర ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని తెలియజేశారు. కావున ఆ ఏరియాలలోని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు.

## మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టకు ముందడుగు

**ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎంపీపీ నగేష్‌కు సామాజిక ప్రజా చైతన్య వేదిక కృతజ్ఞతలు**

**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 7 (మేజర్ న్యూస్) :** బాపులపాడు మండల కార్యాలయ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషించిన గన్నవరం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, మండల ఎంపీపీ యర్రగొర్ల నగేష్ లకు సామాజిక ప్రజా చైతన్య వేదిక సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మహాత్మ పూలే విగ్రహ స్థాపన కోసం దాదాపు పది సంవత్సరాలుగా జరుగుతున్న కృషి నేటితో సఫలీకృతమైందని సభ్యులు పేర్కొన్నారు. విగ్రహ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి 2026 నవంబర్ 11 నాటికి ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించాలనే ఆశాభావం వ్యక్తం చేశారు. విగ్రహ ఏర్పాటుకు ఆరంభం నుండి కృషి చేసిన చలమలశెట్టి రమేష్ బాబు, మండల టీడీపీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరావు సేవలను సభ్యులు ప్రశంసించారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజా నాయకుల విగ్రహాల నిర్మాణానికి అనుమతి ఇచ్చి సహకరించినందుకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వేదిక సభ్యులు యమ్. జయరాణి, వి. సురేంద్ర, వై. రాఘవేంద్రరావు, జీవీ. రామారావు, కొల్లిపర వరప్రసాదరావు, యన్. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం శర్మని కార్యక్రమంలో లంక లితీష్



**మైలవరం మేజర్ న్యూస్ :** మైలవరం లోని పెద్ద హరిజనవాడకు చెందిన ఓలేటి. వెంకటేశ్వరరావు పెద్దకర్మ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ పాల్గొని, వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి దూరు బాలకృష్ణ, నూతక్కి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు రోడ్డుపై దిగబడిన లారీ



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండలం సాలెం పాలెం వేణుగోపాలపురం రహదారిపై దాన్యం లోడుతో వెళ్తున్న లారీ రోడ్డుపై దిగబడిపోయింది వేణుగోపాలపురం నుంచి రైస్ మిల్లుకు దాన్యం తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుందని రైతులు వాపోతున్నారు. ఈ రహదారి పూర్తిగా అధ్వానంగా ఉండటం వల్ల ప్రయాణం నరకయాతన గా మారిందని ప్రభుత్వం తక్షణమే స్పందించి రహదారి నిర్మాణం చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 8వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక– కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు.కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

## సీఎంని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణకు చట్టం చేయటంతో పాటు నిన్నటి ఎన్నికల్లో మాదిగ లకు రాజకీయంగా సగం సీట్లు కేటాయించారని, నామినేటడ్ ప దవులలో మాదిగలకు ప్రాధన్యత కల్పించిన చంద్రబాబా మాదిగలకు వాస్సిన మాట నిలబెట్టుకొని తన నిజాయితీని చాటుకున్నందుకు డిసెంబర్ 4న విజయవాడ జింఖానా గ్రౌండ్లో చంద్రబాబుకి కృతజ్ఞ తలు తెలుపుతూ దశాబ్దాల మాదిగల విజయోత్స సభ వేలాదిమందితో జరిపి విజయవంతం చేశామని సభ ఆదివారం టీడీపీ జాతీయ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి కృతజ్ఞతలు చెప్పామని పేరు పోగు వెంకటేశ్వరరావు మాదిగ తెలిపారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆవర్గీకరణ ఊసే ఎత్తలేదని, రాజకీయంగా మాదిగలకు ఏలాంటి ప్రాధన్యత ఇవ్వలేదని పేరుపోగు ఆవేధన వ్యక్తం చేశారు. చంద్రబాబు అధికారంలోకి రాబట్టే ఎస్సీలలో 59 కులాలకు సామాజిక న్యాయం జరిగిందని, మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ చేసి మేలు చేసిన చంద్రబాబుకి మాదిగ జాతి రుణపడి ఉంటుందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో మాదిగ లకు చేయతనివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబుని కోరామని పేరుపోగు వెంకతశ్వరరావు మాదిగ తెలిపారు. ఆయనను కలిసిన వారిలో వంశీ కృష్ణ, పి.రమెష్, పూనూరు జార్జి, ఆలేటి ఏసుపాదం తదితరులు ఉన్నారు.

## యూటీఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రెడ్డిగూడెం మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డిగూడెంలో నిర్వహించడం జరిగింది. జిల్లా కార్యదర్శి పి.భావని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రెడ్డిగూడెం మండల యూటీఎఫ్ అధ్యక్షులుగా బి.వి.ఎస్ నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా డి ప్రకాష్, ఉపాధ్యక్షులుగా డి.సర్దార్ నాయక్, ఉపాధ్యక్షురాలుగా డి.విజయలక్ష్మి, కోశాధికారిగా కట్టా విజయ్ కుమార్, ఆడిటర్ గా అలవాల బిక్షాలు, కార్యదర్శులుగా డి. శైలశ్రీ, ఎస్.కె.హసీనా, డి. రాంబాబు, ఫణి కుమార్, సతీష్ ప్రసన్న, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కే శంకర్రావు,పి. కస్తూరి లలిత ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల సుందరయ్య హాజరై ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బి సి హెచ్ వి సూర్యనారాయణ వ్యవహరించారు. అనంతరం ముఖ్య అతిథి అలవాల సుందరయ్య మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, పీఆర్సీ కమిటీ వేయాలని,మధ్యంతర భృతి 29శాతం ప్రకటించాలని, పెండింగ్ డి.ఏ.లని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంగరాజు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవుడు, ఆలయాల పవిత్రతపై జగన్మోహన్ రెడ్డికి లెక్కలేదు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి. వి. ఫణి కుమార్, గొడుగు పేట వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, వల్లమూడి లక్ష్మీనరసింహారావు, చల్లారస్తా సెంటర్లో వేంచేసియున్న వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, జగన్నాధపురంలో వేంచేసియున్న జగన్నాథ స్వామి దేవస్థానం కమిటీ సభ్యుడు, తంగిరాల మిధున వ్యాస్, టిడిపి నాయకుడు, హేమాద్రి వెంకట లీలా ప్రసాద్ లు జగన్మోహన్ రెడ్డిపై మండిపడి ఆదివారం తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం కార్యాలయంలో వారు మాట్లాడుతూ,తిరుమల పరకామణి లో కోట్లాది రూపాయల ఆస్తి దోచుకునేందుకు సిద్ధపడ్డారంటే జగన్మోహన్ రెడ్డి వారి పరివారం ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. దేవుడి ఆలయాల పవిత్రతపై జగన్మోహన్ రెడ్డికి లెక్కలేదని ఆగ్రహించి, జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు భక్తుల మనోభావాలపై దాడేనని వారు వ్యాఖ్యానించారు. పరకామణిలో దొంగతనాన్ని తప్పు కాదని సమర్థించడం మరి నేరం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరస్తుల్ని వెనకేసుకొస్తాను అంటూ సమాజానికి జగన్మోహన్ రెడ్డి ఏం చెప్తున్నారని నిలదీశారు. పవిత్ర శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుంది అన్నారు. భక్తులు ఇచ్చిన కానుకలు, ముడుపులు కొట్టేసిన దొంగలతో సెటిల్మెంట్ ఏమిటి? అని ప్రశ్నించారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజలలోను తీవ్ర ఆవేదన కనిపిస్తోంది అన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను తప్పు పడుతున్నారని వారు స్పష్టం చేశారు.దేవుడి హుండీలో చోరీని సెటిల్ చేయటానికి జగన్మోహన్ రెడ్డి ఎవరని నిలదీశారు. కోట్ల మంది భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా? అని ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డి చెప్పినట్టు చిన్న చోరీ కాదు, నేను మహా పాపం చేశాను అంటూ పరకామణి కేసు నిందితుడు రవికుమార్ సంచలన వ్యాఖ్యలు చూస్తే జగన్మోహన్ రెడ్డి, వారి పరివారం తిరుమలను ఏ విధంగా దోచుకున్నారో అర్థం అవుతుంది అన్నారు. రవికుమార్ పశ్చాతాపంపై భక్తులకు, ప్రజలకు తీవ్రమైన సందేహాలు తలెత్తుతున్నాయి. దీనికి ప్రధాన కారణం కేసు నడిచిన విధానం, ఆస్తుల వ్యవహారం, నిందితుడిని వైకాపా నాయకులు బెదిరించి 160 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను వారి బినామీల పేరున వ్రాయించుకున్నారు అనేటటువంటి ఆరోపణలు ఉన్నాయి అన్నారు.చోరీతో కోట్ల ఆస్తులు అర్జించిన వైకాపా నేతల హేయమైన మహా పాపం పై వైకాపా నేతలు ఎందుకు నోరు విప్పడం లేదు అని ప్రశ్నించారు.శ్రీవారి విషయంలో చేసిన మహా పరాధానికి, తప్పు మీద తప్పులు, హత్య అన్ని బయటకు రావాల్సిందే, శిక్ష అనుభవించాల్సిందే అన్నారు. గొడుగు పేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి మంత్రి కొల్లు రవీంద్ర ఆదాయం సమకూర్చితే, మాజీ మంత్రి పేర్ని నాని తన రాజకీయ లబ్ధి కోసం మాట్లాడాడే, ఇప్పుడు పరకామణి కేసులో మాజీ మంత్రి పేర్ని నాని ఎందుకు మాట్లాడడం లేదు అని ప్రశ్నించారు.గత వైసీపీ ప్రభుత్వంలో హిందూ దేవుళ్ళ విగ్రహాలను ధ్వంసం చేసి, హిందువుల మనోభావాలను ఏ విధంగా వైసిపి పాలకులు దెబ్బతీశారో ప్రజలు గ్రహించాలి అన్నారు.

# జాతీయస్థాయి పోటీలు నిర్వహించేందుకు సీఎం కృషి




**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని క్రీడాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు లక్ష్యమని..అందుకోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఏసీఏ తరుపున తమకు ఖాళీగా వున్న స్టేడియాల్లో ఇతర క్రీడలకు సంబంధించి ఇన్ డోర్, అవట్ డోర్ గేమ్స్ నిర్వహించే విధంగా స్టేడియాలు శాప్ తో కలిసి సిద్ధం చేస్తామని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుండి 28 వరకు యోనెక్స్ సన్ రైస్ 87వ సీనియర్ జాతీయస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ జరుగనుంది. 22, 23 అంతర రాష్ట్రాల టీమ్ ఛాంపియన్ షిప్, 24 నుండి 28 వరకు సింగిల్స్, డబల్స్, మిక్సిడ్ డబల్స్ విభాగాల్లో పోటీలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం విజయవాడ పాలీ క్లినిక్ రోడ్ లోని ఇంద్రప్రస్థా హోటల్ లో టోర్నమెంట్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ ఏ.రవినాయుడు, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి, శాప్ మాజీ చైర్మన్ డా.పి.అంకమ్మ చౌదరి పాల్గొని లోగో ఆవిష్కరించారు. అనంతరం ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నలుమూలల జాతీయస్థాయి పోటీలు నిర్వహించాలనేదే సీఎం చంద్రబాబు కోరిక అని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర బ్యాడ్మింటన్ క్రీడాకారులు దేశంలోని ఇతర రాష్ట్ర బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఆదర్శమన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ క్రీడలకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ తో పాటు అన్ని క్రీడలకు సహకారాన్ని అందిస్తామన్నారు. రాష్ట్రంలో నేషనల్ గేమ్స్ నిర్వహించటానికి కావాల్సిన అన్ని క్రీడా మౌలిక సౌకర్యాలు సిద్ధం చేస్తామన్నారు. ఏసీఏ తరుపున మంగళగిరి క్రికెట్ స్టేడియం తో పాటు, ఇంకొన్ని స్టేడియాల్లో అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా బాడీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.విజయవాడలో జాతీయస్థాయి పోటీలు నిర్వహించడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర రాజధానిలో క్రీడా వర్సిటీ, స్టేడియం ఏర్పాటు కానుందని తెలిపారు. అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో శాప్ చాలా చురుగ్గా పనిచేస్తోందని ప్రశంసించారు. క్రీడాకారులకు అందుబాటులోకి ఎక్కువ స్టేడియాలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.. 2029 లో నేషనల్ గేమ్స్ రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషికి అనుగుణంగా శాప్ చైర్మన్ రవినాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. ఇందిరా గాంధీ స్టేడియం ఆదునీకరణ పనులకు ప్లాన్ సిద్ధం అయిందని, త్వరలోనే సీఎం చంద్రబాబు కలిసి ప్లాన్ వివరాలు తెలియజేసి, పనులు యుద్ధప్రాతిపదికన మొదలు పెడతామన్నారు. జింఖానా, విద్యాధరపురం గ్రౌండ్స్ నేషనల్ గేమ్స్ కు అనుకూలంగా తయారు చేస్తామన్నారు. అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని, బ్యాడ్మింటన్ అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందన్నారు. విజయవాడలో జాతీయస్థాయి పోటీలు నిర్వహించడం వలన యంగ్ టాలెంట్ వెలికితీయడానికి ఎంతో దోహదకరంగా ఉంటుందన్నారు.శాప్ చైర్మన్ ఏ.రవి నాయుడు మాట్లాడుతూ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ తో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ లో బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. క్రీడాకారులకు ఉద్యోగాల్లో 3శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరుగుతుందని, డీఎస్సీలో క్రీడా కోటాలో 421 ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తిరుపతిలో కిదాంబి శ్రీకాంత్ కు, విశాఖపట్నంలో సింధు, అమరావతిలో గోపీచంద్కు అకాడమీ ఏర్పాటుకు స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి, శాప్ మాజీ చైర్మన్ డా.పి.అంకమ్మ చౌదరి మాట్లాడుతూ విజయవాడలోని చెన్ను పాటి రామకోటయ్య నగర పాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో జరుగనున్నాయ న్నారు. ప్రభుత్వ సహకారంతో ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ డిస్ట్రిక్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ ఎమ్.ఎస్.ఎన్.ప్రసాద్ తో పాటు ఏపీ బ్యాట్మింటన్ అసోసియేషన్, కృష్ణ డిస్ట్రిక్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులతో పాటు క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## జలధీశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీరామ తాతయ్య

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల లో ఏం చేసి ఉన్న శ్రీ బాల పార్వతి సమేత జలదీశ్వ రస్వామిని జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీ రామ్ తాతయ్య, సతీమణి శ్రీదేవి, కుమారుడు కృష్ణ పవన్, శ్రేదేవి తల్లి తండ్రులు చింతా వెంకట జనార్ధనరావు, విశాలాక్షి దంపతులు ఆదిదంపతులను దర్శించి వారికి విశేష పూజలు నిర్వహించారు. గతంలో ఘంటసాల వచ్చినపుడు ఈదేవాలయ విశిష్టత తెలుసుకొన్న దృష్ట్యా ఆదివారం ఈశ్వరుని ప్రియమైన ఆరుద్ర నక్షత్ర విశిష్ఠ ననుసరించి దేవాలయ దర్శనం చేసుకున్నామని శాసనసభ్యులు తెలిపారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, దేవాలయం తరుపున వీరికి శేష వస్త్రములు ఇచ్చి అమ్మవారి అయ్యవారి చిత్రపటములు అందించారు, అలయ అర్చకులు చావాలి కృష్ణకిశోర్ విశేష పూజలు నిర్వహించి ఆశీస్సులు అందించారు.

# మానవతా స్వచ్ఛంద సేవా ఆధ్వర్యంలో వృద్ధులకు, దివ్యాంగులకు రగ్గులు పంపిణీ



**పెడన, మేజర్ న్యూస్:** ఎముకుల కొరకే చలి ఉండటంతో చాలామంది నిరుపేద వృద్ధులు కనీసం రగ్గులు కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కొంతమంది వృద్ధులకు హక్కుల పంపిణీ చేశామని ఆ సంస్థ అధ్యక్షుడు పేరిశెట్టి నాగరవి తెలిపారు. ఈ మేరకు కప్పల దొడ్డి కైలాస పుర మందిరం వారి మిత్రులు యక్కల సురేష్ అబ్బాయి సాయి సంతోష్ జయంతి సుబ్బలక్ష్మి,బోనగిరి నాగకుమార్,పేరిశెట్టి నాగరవి లఆర్థిక సౌజన్యంతో కప్పలదొడ్డి గ్రామంలోని ఒంటరి చేనేత కార్మికులకు, దివ్యాంగులకు రగ్గులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగ రవి మాట్లాడుతూ మనం సాయం చేయగల స్థాయిలో మనం ఉన్నప్పుడు తప్పనిసరిగా అవసరమైన వారికి సహాయ సహకారాలు అందివ్వాలని ఆకాంక్ష ను వెలిబుచ్చారు. మానవత కార్యదర్శి కాగిత సాంబశివరావు చేనేత కార్మికులు ఎంతోనైపుణ్యంకల కార్మికులని చేనేత పనుల వల్ల తరచూ అనారోగ్యంతో వారు భాధపడుచున్న విషయం మనందరికీ తెలిసిందే. అట్టి వారికి ఈచలి కాలం లో ఎంతో కొంత మేలుచేయాలనే సంకల్పంతో వారికి రగ్గులు ఇవ్వడం ద్వారా వారికి స్వాంతన కలిగించాలనేది తమ ఉద్దేశ్యం అని ఆకాంక్షించారు. మరో ఆత్మీయ అతిథిగా విచ్చేసిన విశ్రాంత సి ఆర్ పి యఫ్ హెడ్ కానిస్టేబుల్ నాగవర ప్రసాద్ మాట్లాడుతూ ఈ వయసులో పక్క వారితో పోల్చుకుంటే ఆరోగ్య సమస్యలు పెరుగుతాయని మనకు దేవుడు ప్రసాదించిన దానితో సంతృప్తి చెందితే ఆరోగ్యానికి ఎంతో కొంత మేలు జరుగుతుందని, అప్పడప్పుడూ ఇటువంటి సంస్థ వారు అందించే వాటితో తృప్తి గా జీవితాన్ని కొనసాగించాలని కోరుతున్నాను అన్నారు. మానవత పెడనశాఖ ట్రెజరర్ కొట్టుకోటేశ్వరరావు మాట్లాడుతూ ఇంతటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన కైలాసమందిర నిర్వాహకులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ వృద్ధులకు తమ మానవత ద్వారా అవసరమైన వారికి అన్నివిధాలా సాయంచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బూసం సాయిబాబు,బళ్ళ నాగేశ్వరరావు, మరకా విఘ్నేశ్వరావు పేరిశెట్టి నాగవర ప్రసాద్,పేరిశెట్టి సాయి,బూసం శ్యామల రావు,యక్కల పీతాంబరరావు, పేరిశెట్టి ఘంటేశ్వరావు, భాస్కరరావు, కోటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## హంసలదీవి రాకాసి అలలు వస్తుంటాయి జాగ్రత్త

**కోడూరు మేజర్ న్యూస్ :** సముద్రపు తీరంలో స్నానాలు చేసేటప్పుడు రాకాసి అలలు వస్తుంటాయని జాగ్రత్త వహించాలని పర్యాటకులకు పాలకాయతిప్ప మెరైన్ ఎస్ ఐ ఉజ్వల్ సూచించారు ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి హంసలదీవి బీచ్ వద్దకు విచ్చేసిన పర్యాటకులకు పలు సూచనలు సలహాలు అందించారు సముద్రంలో గుంతలు ఉంటాయని వృద్ధులను పిల్లలను ఒంటరిగా సముద్ర తీరంలో వదలరాదని హెచ్చరించారు తీరం వెంబడి మెరైన్ సిబ్బంది గస్తీ వహించారు.

## నిరంతరంగా కొనసాగుతున్న మండలి శత జయంతి



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు ప్రధాన సెంటర్లో సాలెంపాలెం పంచాయతీ పరిధిలోని బీసీ సంఘుల ఆధ్వర్యంలో కృష్ణారావుకి నివాళులు అర్పించడం జరిగింది. కృష్ణారావు విగ్రహానికి పూలమాలవేసి స్వీట్స్ పంచి ఘన నివాళులు అర్పించిన అండరాజు శ్రీనివాసరావు కొక్కిలిగడ్డ గోపాలకృష్ణ ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ కృష్ణారావు దివిసీమ ప్రాంతానికి ఎన్నో సేవలు చేశారని ఆయన దిశమ ముద్దుబిడ్డ అని శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిడి మెహర్ బాబా, చిలకలపూడి బాలాజీ, శ్రీనివాసరావు, రాకేష్ వర్మ, దేవరాజు, కోడూరు కుటమ నాయకులు, కోడూరు జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కోట రాంబాబు, మాజీ కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముద్దినే చందర్రావు, కోడూరు నీటి సంఘాల వైస్ ప్రెసిడెంట్ బచ్చు పూర్ణచంద్రరావు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, లింగారెడ్డి పాలెం పిఎసిఎస్ మాజీ చైర్మన్ కడపకొల్లు శ్రీనివాసరావు, బచ్చు వెంకటేష్,జరుగు ఆదినారాయణ, జరుగు కిరణ్ బాబు, విశాంశెట్టి సాయిబాబు, మోపిదేవి నాగస్వరూప్, బడే కృష్ణ., కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దోసపాడులో సంతకాలు సేకరించిన వైసీపీ నాయకులు



**పెదపారుపూడి మేజర్ న్యూస్:** పామర్రు నియోజకవర్గ మాజీశాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆదేశాలను శిరసావహిస్తూ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటిసంతకాల ప్రజాఉద్యమంలో భాగంగా మండల పరిధిలోని దోసపాడు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ మెడికల్ కాలేజీలు ప్రయివేటీకరణ చెయ్యడం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, పార్టీ నాయకులు బల్లవరపు దాసు లతో పాటు పలువురు స్థానికనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పైడమ్మ అమ్మవారి కీ పట్టు వస్త్రాల సమర్పించిన ఎమ్మెల్యే కాగిత దంపతులు



**పేడన, మేజర్ న్యూస్:** గ్రామదేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా ధర్మపత్ని సమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సమర్పించారు.ఈ మేరకు సతీ సమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో కార్యనిర్వాహణ అధికారి, వంశపార్యం పర్య ధర్మకర్తలు, పాలక మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను దుశాలవతో సన్మానించి వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఓటమి ప్రభుత్వా నాయకులు పట్టణ టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎస్.టి.యు మండల అధ్యక్షునిగా దేవరపల్లి కోటయ్య



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్.టి.యు) పమిడిముక్కల మండల శాఖ నూతన అధ్యక్షునిగా దేవరపల్లి కోటయ్య ఎన్నికయ్యారు. మండల కేంద్రమైన పమిడిముక్కలలో నిర్వహించిన ఎస్.టి.యు సమావేశంలో సభ్యులు నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు పి.ఇమ్మానుయేలు ఎన్నికల అధికారిగా వ్యవహరించి నూతన కమిటీని ఎంపిక చేశారు. ఎంపిక అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీని ఇమ్మానుయేలు ప్రకటించారు. నూతన అధ్యక్షునిగా దేవరపల్లి కోటయ్య తో పాటు ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ ఖాలీక్, ఆర్థిక కార్యదర్శిగా పి.వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్లుగా మట్టా విజయకుమార్, మోటుపల్లి సికోల్, ఉపాధ్యక్షులుగా మోటుపల్లి స్టాలిన్ ఎంపికయ్యారు. సంఘం జిల్లా అదనపు కార్యదర్శి మీర్జా ముతహర్ ఆలీ పర్యవేక్షణలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## కోటి సంతకాల సేకరణ చేపట్టిన వైసీపీ నాయకులు



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పమిడిముక్కల గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ గత నెల రోజులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు పామర్రు మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అధికార ప్రతినిది కైలే అనిల్ కుమార్ ఆదేశాలతో కోటి సంతకాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ యలమంచిలి గణేష్ బాబు, కృష్ణాజిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షులు పోలిమెట్ల వంశీకృష్ణ, కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు గుర్విందపల్లి వంశీ, మండల పార్టీ ఉపాధ్యక్షులు పాతూరి చంద్రపాల్, సీనియర్ నాయకులు ముళ్ళపూడి నాగార్జున, బొల్లా రాంబాబు, కొడాలి ఏసుపాదం, ముస్లిం మైనార్టీ పామర్రు నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, డాక్టర్ విభాగం పామర్రు నియోజకవర్గ అధ్యక్షులు దిట్టకవి వెంకట శ్రీనివాసచార్యులు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పరకామణి దొంగతనం చిన్న నేరమా కాదు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డంరాజు మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దొంగతనం నేరం కాదన్నట్టుగా మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి నిజస్వరూపం బయట పెట్టుకున్నారని తండ్రిని అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయలు దోచేశారని ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ముఖ్యమంత్రి పీఠానికి కళంకం తెచ్చారని ఇటువంటి వ్యక్తి అధికారంలో ఉంటే దొంగలకు,గంజాయి,రౌడీలకు హత్య నేర అసాంఘిక శక్తులకు లైసెన్సులు మంజూరు చేసిన ఆశ్చర్యపోవల్సిన అవసరం లేదని అందుకే శ్రీవారు జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పారని గడ్డం రాజు అన్నారు.పరకామణి లో స్వామివారి సొమ్మును కాజేసిన వారిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, శ్రీవారి విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి బాగోతలన్నీ బయటకు వస్తాయని స్వామివారి సొమ్మును కాజేసిన వారిని శ్రీవారు వదలరని మహాపరాధానికి శిక్ష అనుభవిస్తారని గడ్డం రాజు పేర్కొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి బాధితునికి ఆసరా ఫౌండేషన్ ఆర్థిక సాయం



**పెడన, మేజర్ న్యూస్:** రాజీవ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న బైలపాటి అంకమరావుకి ఇద్దరు కుమారులు. మేనరికం వల్ల వచ్చే జెనిటిక్ వ్యాధి తో ఒక బాబు ఈ మధ్యనే చనిపోవడం జరిగింది అదే వ్యాధితో రెండో బాబు కూడా బాధపడుతున్నాడు వారు స్తోమతకు మించి వైద్యం నిమిత్తం ఖర్చు చేయడం జరగటం వల్ల వారి పరిస్థితి గమనించిన ఆసరా ఫౌండేషన్ టీం వీడియో తీసి ఫౌండేషన్ లో పెట్టడం జరిగింది. వీడియో చూసిన ఫౌండేషన్ సభ్యులు, ఇతర దాతలు వారికోసం కొంత నగదును సేకరించటంతో వారికి అందించడం జరిగిందని ఆసరా ఫౌండేషన్ చైర్మన్ అబ్దుల్ సమద్ తెలిపారు. కెమెరాకు నగదు బాధితుడి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆసరా ఫౌండేషన్ తరపున శనివారం, 15,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అన్నారు. వెంటనే స్పందించి కులమతాలకు అతీతంగా ఆర్థిక సహాయం అందించిన దాతలకు ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు ఎండి అమీన్ మాస్టర్,ఎండి ఇర్ఫాన్ (పోలీస్), ఎండి ఇర్ఫానుల్లా మాస్టర్, అబ్దుల్ కలాం (హాయ్ మొబైల్స్) అబ్దుల్ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి భవానికి డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం తాడంకి పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఇస్లావత్ భవానికి పదోన్నతి లభించింది. ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు పంచాయతీల్లో పనిచేస్తున్న కార్యదర్శులకు పదోన్నతులు ఇస్తూ డిప్యూటీ ఎంపీడీవోల హోదాను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాడంకి గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న భవానికి పదోన్నతి లభించడంతో డిప్యూటీ ఎంపీడీవో హోదా లభించింది. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ భవానీని డిప్యూటీ ఎంపీడీవో గా నియమిస్తూ ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని ఏ కొండూరు మండలంలో నియమించారు. పదోన్నతి పై బదిలీ అయి వెళుతున్న భవానీని సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఇంచార్జ్ కార్యదర్శి నాగుల్ మీరా, సచివాలయ సిబ్బంది, యు ఎఫ్ ఆర్ టి ఐ రాష్ట్ర కోకన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్, కోస్తా జిల్లాల అధ్యక్షుడు బేతపూడి జోగేశ్వరరావు, సామాజిక కార్యకర్తలు మరిది సాంబశివరావు, సాకే రాములమ్మ తదితరులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భవాని తమ గ్రామంలో చేసిన సేవలను పలువురు కొనియాడారు.

# ఏపీఎన్జీవో చల్లపల్లి యూనిట్ నూతన కార్యవర్గ ఎన్నిక అధ్యక్షునిగా పివి. మాధవేంద్రరావు, సహాధ్యక్షునిగా బ్రహ్మానందరావు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(ఏపీఎన్జీవో) చల్లపల్లి యూనిట్ నూతన కార్యవర్గ ఎన్నికలు చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం జరిగాయి. చల్లపల్లి యూనిట్ అధ్యక్షునిగా పి.వి. మాధవేం ద్రరావు, సహాధ్యక్షునిగా పూసపాటి బ్రహ్మానందరావు, ఉపాధ్యక్షులుగా జి.వి.రమణ, ఎం.రాజకుమారి, వై.శ్యాంసన్ బాబు, కార్యదర్శిగా సిహెచ్వీడి.ప్రసాదరావు, సహాయ కార్యదర్శులుగా జి.రాంబాబు, ఎ. శ్రీనివాసరావు, అబ్దుల్ వాజిద్, వై.శివనాగలక్ష్మి, కోశాధికారిగా కె. రామకోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా కె.రవిఅంకినీడుప్రసాద్, పి.విష్ణు, ఎస్. నాగలక్ష్మి, వై.నాగలక్ష్మి, వి.లావణ్యలు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా జి.వెంకటేశ్వర్లు, ఓగిరాల నాగమల్లేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాసరావు, కె.ద్రాక్షాయణి, టి.శ్రీనివాసరావులు ఎంపికయ్యారు. ఎన్జీవో యూనిట్ కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకూరి. శ్రీనివాసరావు, ఏ.వెంకటేశ్వరరావులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. డీపీవో కార్యాలయ ఏవో వి.సీతారామయ్య పరిశీలకునిగా వ్యవహరించగా, అవనిగడ్డ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు బి.రాజేం ద్రకుమార్ ఎన్నికల అధికారిగా, శిర్విశెట్టి సురేష్కుమార్ సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నూతన కార్యవర్గం మూడేళ్లపాటు పదవిలో ఉంటుంది. కొత్త కార్యవర్గాన్ని ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ వ్యవస్థాపక అధ్యక్షులు తోట సుధాకరరావు, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వరరావు మృతి
### నివాళులర్పించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జల వనరుల శాఖలో సుదీర్ఘ కాలం ఏఈగా విధులు నిర్వహించిన పులిగడ్డ వెంకటేశ్వరరావు ఆదివారం తెల్లవారుజామున విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వారి స్వగ్రామం అవనిగడ్డ మండలం పులిగడ్డలో ఆయన భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, యువ నాయకుడు మండలి వెంకట్రామ్ సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. వెంకటేశ్వరరావు మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. తూర్పు కృష్ణా పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డీసీ చైర్మన్లు నిడమానూరు దిలీప్ కుమార్, బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు, అయినపూడి భానుప్రకాష్, ఇరిగేషన్ ఈఈ రావెళ్ల రవికిరణ్, డీఈ గణపతి, ఆర్ అండ్ బీ డీఈ ఎం.రమేష్, ఏఈలు, నీటి సంఘ అధ్యక్షులు, కూటమి నాయకులు నివాళులు అర్పించారు.

## ఏఈ వెంకటేశ్వరరావుకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సుదీర్ఘకాలం ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న పులిగడ్డ వెంకటేశ్వరరావు ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో హాస్పటల్ లో మరణించారు, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మధ్యాహ్నం పులిగడ్డ గ్రామంలోని వారి స్వగృహంలో వెంకటేశ్వరరావు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈయన వెంట ఉల్లిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వెంకటేశ్వరరావు పార్థివ దేహానికి ఘన నివాళులర్పించారు

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తను పరామర్శించిన కనపర్తి శ్రీనివాసరావు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్త గరికపాటి పోతరాజు అనారోగ్యంతో రేపల్లె ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు పోతురాజుని కలిసి పరామర్శించారు.గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పోతురాజును కనపర్తి కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులకు శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని వారిని కోరారు. పరామర్శించిన వారిలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బండే శ్రీనివాసరావు, పర్చూరి దుర్గాప్రసాద్, బండే రాఘవ, కర్రా సుధాకర్, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, మేడికొండ విజయ్,గుంటూరు వినయ్,అడపా శ్రీను, కొల్లూరి వాసు,కొల్లూరి ఇమ్మానియేలు,కమ్మిలి సుబ్రహ్మణ్యం తదితరులున్నారు.



## వైఎస్సార్సీపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

**పామర్రు మేజర్ న్యూస్ :** స్థానిక యలమర్రురోడ్డులో గల డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల ప్రజాఉద్యమం లో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంతకాలను సేకరించారు. మాజీశాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆదేశాలమేరకు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పామర్రు టౌన్ అధ్యక్షులు నందిపాటి సురేషరెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, వైస్ ఎంపీపీ ఆరుమళ్ళ రమాదేవి, ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, పామర్రు ఉపసర్పంచ్ దేవిరెడ్డి బాలవేంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ వాణిజ్యవిభాగం అధ్యక్షులు నీలిశెట్టి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పెయ్యల రాజు, సీనియర్ నాయకులు కొచ్చెర్ల శ్రీను, డాక్టర్స్ విభాగం అధ్యక్షులు దిట్టకవి, 18వ వార్డు సభ్యురాలు నీలిశెట్టి పద్మిని, పామర్రు మండల పార్టీ సభ్యురాలు కుందేటి రాణి, మంత్రిపాలెం ఎంపీటీసీ కాకుమాను శ్రీలక్ష్మి, నిడుమోలు మాజీ సర్పంచ్ చిన్నం రత్నాభాయి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెడన నియోజకవర్గం యాదవ సంఘం ఉదారత



**పెడన, మేజర్ న్యూస్ :** నియోజవర్గం యాదవ సంఘం (వాట్స్ యాప్ గ్రూప్ ) ఉదారత చూపింది. ఇటీవల ఉయ్యూరు పట్టణంలో నలుగురు యువకులు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురయ్యారు.వీరిలో ఒక యువకుడు మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడి అవయవాలను కోల్పోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు గ్రూప్ అడ్మిన్ కొలుసు చందు యాదవ్ బాధితులకు సహాయ సహకారాన్ని అందించేందుకు వాట్సాప్ గ్రూపులో పిలుపునిచ్చారు. స్పందించిన సభ్యులు అతి తక్కువ సమయంలోనే 60 వేల రూపాయలను సమీకరించారు. ఈ మొత్తాన్ని కొంతమంది సంఘ నాయకులు ఆదివారం నాడు ఉయ్యూరు వెళ్లి బాధిత కుటుంబ సభ్యుల ఓదార్చి ఒక్కొక్క కుటుంబానికి 15 వేల రూపాయల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు పల్లపోతు అంకరాజు కొణతం రాంబాబు పుట్టి నాగరాజు బోయిన నాగరాజు జొన్నలగడ్డ ప్రసాదు జొన్నలగడ్డ అంజి దండు బోయిన గణేష్ లంకపల్లి మల్లేష్ నూనె కళ్యాణ్ కోరసిక బాలు ఏపీ మీడియా అసోసియేషన్ కృష్ణాజిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ సుభానికు టీడీపీ మైనార్టీ సత్కారం




కొండపల్లి మేజర్ న్యూస్ : కొండపల్లి మున్సిపాలిటీ కో– ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన తెలుగుదేశం మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్ సుభాని కు మైలవరం టిడిపి మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లంకె లితీష్ హాజరయ్యారు. శాలువా, పూలమాలలతో మహబూబ్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైలవరం టిడిపి మైనారిటీ టౌన్ పార్టీ అధ్యక్షుడు కరీం దాదా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో మైనార్టీ వర్గాలకు ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. మైనార్టీలకు ప్రాధాన్యమిస్తున్న స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చారుగొండ ప్రసాద్, బాజీ, సుభాని, దాదర్, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్క్రబ్ టైఫస్ నిర్ధారణతో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు



**గుడ్లవల్లేరు డిసెంబర్ 7 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు గ్రామంలో ఇద్దరికి స్క్రబ్ టైఫాస్ వ్యాధి నిర్ధారణ జరగటంతో గ్రామంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య నివారణా ర్యలు చేపట్టాలని గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్ ఆదేశించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు స్క్రబ్ టైఫస్ వ్యాధి నిర్ధారణ జరిగిన ప్రాంతాన్ని, గ్రామంలోని కొన్ని ప్రాంతాలను పరిశీలించి చేపట్టాల్సిన ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలను సానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ కు, ప్రత్యేక పారిశుద్ధ్య బృందాలకు నిర్దేశించారు. వ్యాధి ఇతరులకు వ్యాపించకుండా పారిశుద్ధ్య చర్యల్లో భాగంగా సున్నం బ్లీచింగ్ చల్లించి డిజిన్ఫెక్షన్ చేయించి వ్యాధి నియంత్రణా చర్యలను శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ బృందాలచే జరిగిస్తున్నారు. పంచాయతీ చేపడుతున్న చర్యలపైన మండల టీడీపీ అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి పంచాయతీ కార్యదర్శి నరసింహారావు ను అడిగి తెలుసుకున్నారు. సదరు పారిశుద్ధ్య పనులను మాజీ సర్పంచ్ చాపరాల బాలాజీ,, పర్యవేక్షిస్తున్నారు. అలాగే వైద్య బృందాలు సైతం అప్రమత్తంగా వున్నట్లు కార్యదర్శి నరసింహారావు తెలిపారు.

# శ్రీ కొండలమ్మని దర్శించుకున్న 10 వేల మంది భక్తులు





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ డిసెంబర్ 07 :** మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు ఈ రోజు ఆదివారము ఆగుట వలన అధిక సంఖ్యలో షుమారు 10 వేలమందికి పైగా భక్తులు శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకొనినారు. భక్తుల సౌక ర్యార్థం త్రాగునీరు, ఉచిత ప్రసాద వితరణ జరిగినది. దేవస్థానము పరిసర ములను శుభ్రము చేయించి, బ్లీచింగ్ చల్లించటమయినది. శ్రీ అమ్మవారికి అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాలపొంగళ్లు సమర్పించినారు. దేవస్థాన ము పరిసరములలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గుడ్లవల్లేరు ఎస్ సత్యనారాయణ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినారు. దేవస్థానం ఛైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు, ఈవో ఆకుల కొండలరావు తమ సిబ్బందితో సహా శ్రీ అమ్మవారి దేవస్థానములో ఏర్పాట్లను పర్యవేక్షించినారు.

**9న హుండీ లెక్కింపు**

ది.09.12.2025 మంగళవారము శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో దేవస్థానము ధర్మకర్తల మండలి, సభ్యుల సమక్షము లో, దేవధాయ ధర్మదాయ శాఖ అధికారుల ఆధ్వర్యములో, హుండీ లెక్కింపు జరుగునని ఆశక్తి గల భక్తులు సదరు లెక్కింపులో పాల్గోనవచ్చునని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## 20 మంది అయ్యప్ప స్వాముల ఇరుముడి

**కొత్తపల్లి పూర్ణచంద్రరావు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు**



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలో కొత్తూరు తాడేపల్లి శివాల యంలో కొత్తూరు తాడేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కొత్తపల్లి పూర్ణచంద్రరావు ఇరుముడి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. 40 రోజులు పూజలు తర్వాత జరిగే ఇరుముడి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైలవరం నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి మెండెం జమలయ్య, గ్రామ తెలుగుదేశం నాయకులు చింతా సుధాకర్, సింహాద్రి వెంకట నారాయణ, టి. దుర్గారావు, షేక్ పెద్దబ్బాయి, గరిమెళ్ల అనిల్, శివానాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## బాల చైతన్య స్ఫూర్తి క్రీడల ఏర్పాట్లను పరిశీలించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** 14వ బాల చైతన్య స్ఫూర్తి క్రీడా ఉత్సవాలు సోమవారం ఉదయం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం పట్టణం లోని జి.వి.జె జిల్లా పరిషత్ ఉన్నత బాయ్స్ హై స్కూల్‌లో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే శ్రీరాం (తాతయ్య) స్వయంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మశ్రీ గెంటెల వెంకటరమణ (గురువు) స్ఫూర్తితో ప్రారంభమైన బాల చైతన్య స్ఫూర్తి క్రీడలు ఈసారి మరింత విస్తృతంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. క్రీడల ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ నైపుణ్యం, పోటీ భావన పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ క్రీడా ఉత్సవాల్లో పాల్గొని, పిల్లలకు మరింత ప్రోత్సాహం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, డీసీ కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, పీడీ ఎం. శ్రీనివాసరావు, వివిధ పాఠశాలల పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.





## తక్కువ ఖర్చుతో పౌష్టికాహారం పొందే విధానం

**మహిళలకు పెరటి తోట ప్రాధాన్యతపై అవగాహన**

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల లో మహిళలకు తక్కువ ఖర్చుతో పౌష్టికాహారం పొందేవిధానం, పెరటి తోట ప్రాధాన్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు కలసి ఏ.సంధ్యారాణి, పాల్గొని పార్వతి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పెరటి తోటలు, స్థానిక మహిళలు తో సందర్శించారు. నరసరావుపేట విద్యార్థులు పెరటి తోట వల్ల ఉపయోగాలు, పర్యావరణానికి కలిగే మేలులు, తక్కువ ఖర్చుతో పౌష్టికాహారం పొందే విధానం వంటి అంశాలను వివరించారు. మహిళలకు ఏ.సంధ్యారాణి తమ అనుభవాలను కూడా పంచుకున్నారు. ఇంటికి తాజా కూరగాయలు అందుబాటులో వుండ టం వలన లాభాలు, సమయం, ధనం ఆదా కావడం, ఇంట్లో తయారుచేసే ఉరగాయలకికావలసిన పదార్థాలను స్వయంగా పండించుకోవడం ప్రయోజ నకరంగా ఉంటాయన్నారు బాపట్ల నుండివచ్చిన ఇన్ ఛార్జిలు సి. సంధ్యా రాణి, ఏ. సువర్ణలత కె. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## అయ్యప్ప మాల స్వామి భక్తుల ఇరువుల్లాలో విక్కుర్తి



**నాగాయలంక, మేజర్ న్యూస్ :** నాగాయలంక మండల పరిధిలోని నాలి గ్రామంలో అయ్యప్ప స్వామి మాలదారుల ఇరుమళ్ళ కార్యక్రమంలో విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. నాలి గ్రామంలో శ్రీ మణికంఠ శక్తి పీఠం ఆధ్వర్యంలో ఆదివారం ఇరుముళ్ల కార్యక్రమం అయ్యప్ప స్వామి నామస్మరణ మధ్య ఇరుముళ్ల కార్యక్రమం జరిగినది ఇరుముళ్ల కార్యక్రమంలో విక్కుర్తి శ్రీనివాస్ పాల్గొని ఇరుముల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించి అయ్యప్పస్వామి మాలదారుల ఆశీస్సులు అందుకున్నారు ఇరుముల కార్యక్రమానికి హాజరైన విక్కుర్తి శ్రీనివాసు ను ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు అయ్యప్పస్వామి మాలాదారులు ఘనమగా సన్మానించి పీఠము తరపున జ్ఞాపికను అందించినారు విక్కుర్తి శ్రీనివాస్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా పలువురు స్వాములు మాలదారులు ఆక్షించారు గ్రామ ప్రముఖులు విశ్వనాథపల్లి రాములు, కోపనాతి నాంచారయ్య విశ్వనాథపల్లి బిక్షం శంకరరావు విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు విక్కుర్తి రాంబాబు ప్రముఖ న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ బర్మా శ్రీను హరి కిరణ్ నవీన్ పున్నయ్య చౌదరి పాటుగా పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వామి మాలాదారులు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## నిరుపేద కుటుంబానికి రావెళ్ల కృష్ణ సేవాసమితి సహాయం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం రామానగరం గ్రామానికి చెందిన గంజాలశ్రీను అనే నిరుపేద దివ్యాంగుని కుటుంబానికి రావెళ్ల కృష్ణ సేవాసమితి చైర్మన్ రావెళ్ల ఉదయ్కుమార్ రూ.10వేల సహాయాన్ని అందచేశారు. అంగవైకల్యంతో 15 సంవత్సరాల నుంచీ పనులు చేసుకోలేని స్థితిలో ఉన్న శ్రీనుకు తల్లిదండ్రులు ఒకరితర్వాత మరొకరు అనారోగ్యంతో మృతిచెందగా, అమాయకంగా ఉండే ఇద్దరు అక్కలు ఉన్నారు. కుటుంబ దీనస్థితిని తెలుసుకున్న ఉదయ్కుమార్ స్పందించి తనవంతు బాధ్యతగా రూ.10వేల సాయాన్ని అందించారు. సేవాసమితి అధ్యక్షుడు, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, నీటిసంఘం అధ్యక్షుడు గొరిపర్తి సుబ్బారావు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ, నేతలు జన్ను నాంచారయ్య, ముమ్మనేని సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**పామర్రు మేజర్ న్యూస్:** మార్గశిర మాసం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా పామర్రు లో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి దేవస్థానం (శివాలయము)లో పామర్రు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, అన్నాభిషేకము, లక్ష బిల్వార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు బేతనాభొట్ల సుబ్బారావు, గడియారం సుబ్రహ్మణ్యం, బేతనాభొట్ల చంద్రశేఖరశర్మ, రొంపిచర్ల కాశీ విశాలాక్షి, చిట్టా విజయశ్రీ, బేతనాభొట్ల రాజేశ్వరశాస్త్రి, ఇతర బ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశేషమైన అలంకారాలు, మంత్రపుష్ప నీరాజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నిరుపేదలకు ఆదుకోవడమే ధ్యేయం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** నిరుపేద ప్రజలకు తమ వంతు కృషి చేస్తానని జరపల బిచ్చ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ రిటైర్ మేనేజర్ జరపలా చాందియా పేర్కొన్నారు. మండలంలోని పెద్ద తండాలో ఆదివారం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరబలా బిచ్చ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా నిరుపేద ప్రజలకు ఆపన్న హస్తం అందించటానికి కృషి చేస్తామన్నారు.

## రాయచోటి ఘటన బాధాకరం



**నాగాయలంక డిసెంబరు 7 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో పాత్రికేయ సమావేశంలో స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ రంగారావు బాధాకరం వ్యక్తపరిచారు. అన్నమయ్య జిల్లా రాయచోటి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బిసి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల భాస్కర్ ఇంటిపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి అనుచరులు పట్టపగలు ఇనుప రాడ్లతో దాడి చేయడం దురదృష్టకరమని బాధను వ్యక్తపరిచారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ చెన్ను రంగారావు ప్రకటన విడుదల చేసి నారు. ఆయన మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ అభివృద్ధి సిగ్గుచేటు అన్నారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురించి మంత్రి రాంప్రసాద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ విజయ్ భాస్కర్ మీడియా నోట్ విడుదల చేస్తే దానికి ప్రతీకారంగా దాడి చేయడం ఏమిటన్నారు గుంపులుగా ఆయన ఇంటిపై దాడి చేయడం అత్యంత అమానుషం ఈ దాడిలో ఆయన తీవ్ర గాయాలు కావడం ఎంతో బాధాకరమన్నారు ప్రస్తుత రక్త గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్న విజయ్ భాస్కర్ కు పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ నిందితులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ప్రభుత్వం అధికారులను డిమాండ్ చేసినారు.

# నాలుగో తరగతి ఉద్యోగుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి



**న్యాయమైన డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టాలి**

**నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి**

**ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్**

**విజయవాడ, డిసెంబర్ 07, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లోని నాలుగో తరగతి ఉద్యోగుల ఖాళీలను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని.. వారిపై పనిభారం తగ్గించాలని ఏపీ ఎన్జీజీవో అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నగరంలోని గాంధీనగర్ ఏపీ ఎన్జీవో హోమ్ లో జరిగింది. కార్యక్రమానికి ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎన్జీజీవో అసోసియేషన్ ఎప్పుడూ ముందుంటూ చిత్తశుద్ధితో కృషిచేస్తోందన్నారు. వారికి న్యాయంగా దక్కాల్సిన పదోన్నతులు, వేతన సవరణలపైనా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘానికి ఏపీ జేఏసీ పక్షాన, ఏపీ ఎన్జీవోస్ పక్షాన పూర్తి తోడ్పాటు ఉంటుందని, సమస్యల పరిష్కారానికి చేయూతనిస్తుదని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడంలోనూ, ఉమ్మడి ఐక్య కార్యాచరణ ఉద్యమాలను విజయవంతం చేయడంలో ఏపీ ఏసీవో ముందుంటోందన్నారు. ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కూడా ఉద్యోగులకు సంబంధించిన అన్ని అంశాల్లో ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో ముందుంటారని, ఉండాలని కోరుకుంటూ నూతన కార్యవర్గానికి మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు విద్యాసాగర్ తెలిపారు. ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.ఎస్.సాయిరాం, అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం చూస్తే ఎన్జీవోస్ తరువాత రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న కేడర్ నాలుగో తరగతి ఉద్యోగులు.. ఏ ఆఫీసులో చూసినా 30 శాతం నుంచి 40 శాతం మంది నాలుగో తరగతి ఉద్యోగులు ఉండే పరిస్థితి..ఇప్పుడు ముగ్గురు ఇద్దరికి, ఇద్దరు ఒకరికి పడిపోయిన పరిస్థితులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో నాలుగవ తరగతి ఉద్యోగుల ఖాళీలు ఎన్ని ఉన్నాయో వాటిని భర్తీచేయాలని.. పదోన్నతులకు సంబంధించిన రోస్టర్ పాయింట్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు.. అవసరమైతే కొంత సడలింపు ఇచ్చేలా గౌరవ ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేయాలని పేర్కొన్నారు. ఆల్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గా వి.ఎస్.సాయిరాం (ఎన్టిఆర్)అధ్యక్షుడుగా ఎన్.చంద్రశేఖర్ (విశాఖ)సహా ధ్యకుడుగా వి.శ్రీనివాసరావు (విజయనగరం)ఉపాధ్యక్షులు గా సి హెచ్.వీర వెంకయ్య (ఏలూరు) జి.శ్రీనివాసరావు (అనకాపల్లి)జి.నాగేశ్వరరావు (నెల్లూరు) కె.బాబూరావు (మన్యం)కార్యనిర్వాహక కార్యదర్శిగా పి.బాలరాజు (కృష్ణా) ప్రచార కార్యదర్శి గా జి.గౌరి నాయుడు (పార్వతీపురం)సంయుక్త కార్యదర్సు లుగా కె.శ్రీనివాసరావు (గుంటూరు)ఎం.బాలస్వామి (కర్నూలు) లు ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డి ఎస్ ఎన్ రెడ్డి ప్రకటించారు సహాయ ఎన్నికల అధికారి గా డి.రమేష్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఎపి ఎన్జిజిఓ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జానకి ఎన్టిఆర్ జిల్లా సహధ్యక్షులు వి వి ప్రసాద్ కో శాధికారి కె వై ఏం మాంక్యాలరావు ఉపాధ్యక్షుడు జి.రామకృష్ణ వివిధ జిల్లాల నాల్గోవతరగతి ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం వడ్రంగి పనివారల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం జగన్నాధపురం జగన్నాథ స్వామి దేవాలయంలో మచిలీపట్నం వడ్రంగి పనివారల నూతన సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా సంఘ లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీ పాల్గొన్నారు. వడ్రంగి పనివారల సంఘం గౌరవ సలహాదారులు గడ్డంరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధ్యక్షులుగా కొరగంటి కాంతారావు ప్రధాన కార్యదర్శిగా పరసా లక్ష్మీనారాయణ కార్యవర్గ సభ్యులచే సంఘ నిబంధన మేరకు లంకిశెట్టిబాలాజీ సభ్యులచే ప్రమాణం చేయించారు. అనంతరం లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ నూతన కార్యవర్గం సంఘ అభివృద్ధికి కృషి చేయాలని 500 మంది సభ్యులు కలిగిన మచిలీపట్నం వడ్రంగి పని వారలసంఘం ఆదర్శంగా నిలవాలని తెలిపారు పనిలో నీతి నిజాయితీగా వ్యవహరించి గృహ నిర్మాణదారుల మన్ననలు పొందాలని అన్నారు ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేయాలని మచిలీపట్నంలో వడ్రంగి పనివారల కోసం ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా అర్హులైన వడ్రంగి పని వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ద్వారా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని మచిలీపట్నంలో ఎంతో నైపుణ్యం కలిగిన వడ్రంగి పని వారు ఉన్నారని ఇతర రాష్ట్రాలలో ఇతర జిల్లాలలో మచిలీపట్నం వడ్రంగి పని వారిచే తయారు కాబడిన కళాఖండాలు ఉన్నాయని బాలాజీ పేర్కొన్నారు. సంఘ అధ్యక్షులు కాంతారావు మాట్లాడుతూ, వడ్రంగి పనివారల సంక్షేమ భవన్ కు స్థలం కేటాయించాలని వడ్రంగి పనివాళ్ల కొరకు కాలనీ ఏర్పాటు ప్రభుత్వం నుండి సబ్సిడీ రుణాలు అందించి ఆధునిక పరికరాల కొనుగోలుకు సహకారం అందించాలని తెలిపారు. సంఘ గౌరవ సలహాదారుడు గడ్డంరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేతివృత్తి దారులకు చేయూతనిస్తుందనివడ్రంగి పనివాళ్ల సంక్షేమ భవన్ స్థల ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పార్లమెంట్ సభ్యులు బాలశౌరి రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ,డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ దృష్టికి తీసుకు వెళ్తానని సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్రంగి పనివారల సంఘ ప్రతినిధులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పైడమ్మ అమ్మవారి జాతరకు పోటెత్తిన భక్తులు





**పెడన, మేజర్ న్యూస్:** పట్టణంలో వేంచేసి ఉన్న గ్రామ దేవత కొలుచు వారి కొంగు బంగారమైన శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర నేటితో 5వ రోజుకు చేరుకున్నాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి, వ్యవస్థాపక ధర్మకర్త దాసు వాయునందనలతో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం అమ్మవారికి ప్రీతికరమైన రోజు కావడంతో పట్టణమంతా సందడి వాతావరణం నెలకొంది. వాడ వాడల అమ్మవారికి శిడి బండ్లను కట్టి మొక్కులు తీర్చుకున్నారు. మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో డప్పు వాయిద్యాలతో శిడిబండ్ల ఊరేగింపు పట్టణ ప్రధాన రహదారి గుండా ఆలయానికి చేరుకున్నారు. ఆదివారం అన్ని ప్రభుత్వ కళాశాలలు పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు సెలవు అవటంతో పట్టణమంతా జాతర మహోత్సవాలతో వచ్చిన భక్తులతో కిటకిటలాడుతూ అమ్మవారి దర్శనం కోసం బొత్తులు ఆలయంలో బారులు తీరారు. ఎస్పీ ఆదేశాల మారకు డిఎస్పి పర్యవేక్షణలో బందరు రూరల్ సీఐ ఆధ్వర్యంలో పట్టణంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు పోలీసు అధికారులు చేశారు. ఈ జాతర మహోత్సవాలు ఈనెల 14 వరకు జరుగుతాయని అనంతరం వారి అన్న సమారాధన ఉంటుందని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

## సినారే కళాపీఠం రాములుకు ఎమ్మెల్యే సత్కారం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మహాకవి డాక్టర్ సీ.నారాయణ రెడ్డి కళాపీఠం వ్యవస్థాపకులు మల్లికేడి రాములును ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. తెలంగాణా రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కోట మండలం రాచాలపల్లికి చెందిన మల్లికేడి రాములు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాదును మర్యాదపూర్వకంగా కలిశారు. బుద్ధప్రసాద్ ఉమ్మడి రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రిగా ఉన్నపుడు కలిగిన పరిచయంతో రాములు అవనిగడ్డ వచ్చి ఎమ్మెల్యేను కలిసి గత స్మృతులు పంచుకున్నారు. ఈ సందర్భంగా రాములును ఆయన ఆత్మీయపూర్వకంగా సత్కరించారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవరుగా పని చేసి ఉత్తమ ఉద్యోగి అవార్డులు అందుకున్న రాములు డాక్టర్ సీ.నారాయణరెడ్డికి డ్రైవరుగా సినారే ప్రోత్సాహం, ఆదరణ పొందారని తెలిపారు. 2018లో సినారే కళాపీఠం స్థాపించి రాములు తన స్వగ్రామంలో విద్యా ప్రోత్సాహక, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాములు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో తమకున్న పరిచయంతో బుద్ధప్రసాద్ తనను సాహిత్యపరంగా నిత్యం ప్రోత్సహించే వారని తెలిపారు. తాను ప్రతి ఏటా సినారే జయంతి జులై 29వ తేదీ నిర్వహిస్తూ కళాకారులకు, రచయితలకు సినారే సాహిత్య పురస్కారాలు అందిస్తున్నట్లు తెలిపారు.

## కూనపరాజుపర్వలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల కూనపు రాజు పర్వ గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ వారి ఆర్థిక సహాయంతో అభ్యుదయ యువశక్తి సంఘం వారి ఆధ్వర్యంలో... నేడు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ జరిగిశిబిరంలో కంటి వైద్యులు పల్లి పాము లక్ష్మి కుమారి పాల్గొని 100 మందికి కంప్యూటర్లో కళ్ళు పరీక్షించి ఉచితంగా మందులు అందజేసినారు,. కంటి చుక్కలములు, కంటి పొరలు ఉన్నవారిని 22 మందిని విజయవాడ చైతన్య కంటి ఆసుపత్రునకు రిఫర్ చేయడమైనది. ఈ శిబిరంనందు ఆ గ్రామ పంచాయితీ మాజీ వైస్ సర్పంచ్ పొన్నగంటి కృష్ణ ప్రసాద్, గ్రామటిడిపి కమిటీ ప్రెసిడెంట్ బండారి కొండ, టిడిపి నాయకులు మడిమల నాగమల్లేశ్వరరావు, పొనగంటి సతీష్, జి శ్రీనివాసరావు, గుత్తి శేఖర్, అభ్యుదయ యువశక్తి సంఘం అధ్యక్షులు చింతిరాల వెంకటేశ్వరరావు, సభ్యులు నమ్మిక శివనాగులు, విస్సన్నపేట సిరి ఆర్టికల్స్ ప్రొప్రైటర్ వెంపటి సురేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతకు భవాని భక్తుల నాగ పంచ హారతి



**పెడన మేజర్ న్యూస్:** గ్రామ దేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి ఏలూరు నుండి వచ్చిన భవాని భక్తులు ప్రత్యేక నాగపంచమి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా 5 పంచ హారతులు 1 నాగ పంచ హారతి అమ్మ వారికి ఇచ్చారు. ఆలయం అంత పైదమ్మ తల్లి నామ స్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమం ఆలయ ఈ వో వెంకట కృష్ణారావు, వ్యవస్థపక ధర్మకర్త దాసు వాయినందనరావు దగ్గర ఉండి పర్యవేక్షణ చేశారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999